క్లుప్తంగా

ఉగ్రవాద అంతమే ప్రధాని లక్ష్యం



మాట్లాడుతున్న సంపత్‌రావు

ఇల్లందకుంట: ఉగ్రవాదం అంతం చేయడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి అధ్యక్షతన శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన పోరాడాలని తీర్మానించారు. కార్యక్రమ కన్వీనర్ రావుల విజయ్‌బాబు, కో కన్వీనర్ గుత్తికొండ రాంబాబు, అంతం ఎల్లారెడ్డి, నల్ల లింగారెడ్డి, మురహరి గోపాల్, మట్ట పవన్‌రెడ్డి, దుర్గయ్య, దేవేందర్, ఇంగ్లే రమేష్, స్వామిదాస్, రవీందర్, అనిల్, కిషన్‌రెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, విజయగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



తిమ్మాపూర్: రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గ విస్తరణలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు చోటు లభించే అవకాశం ఉందన్న సమాచారంతో కాంగ్రెస్ జిల్లా నాయకులు శనివారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు. క్యాంపు కార్యాలయంలో, అల్గునూర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి అభిమానం చాటుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేశ్, జిల్లా నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఎస్ఎల్ గౌడ్, పులి కృష్ణ, మురళీధర్‌రెడ్డి, ఓదెలు, మల్లారెడ్డి, రవీంద్రచారి, కొండలరావు, దామోదరరెడ్డి, రత్నాకర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, త్రినాథ్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

దేశం కోసం ప్రతి ఒక్కరూ సమయం కేటాయించాలి

హుజూరాబాద్: దేశం కోసం ప్రతి ఒక్కరూ సమయం కేటాయించాలని రాష్ట్రీయ స్వయం సేవా సంఘ్ భౌతిక ప్రముఖ గుత్తికొండ రాజశేఖర్ అన్నారు. శనివారం శ్రీవాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. దేశ అభివృద్ధి కోసం ఛత్రపతి శివాజీ చెరువుల నిర్మాణం, వ్యాపారం కోసం నౌకాశ్రయాలను ఏర్పాటు చేశారని కొనియాడారు.

ముక్కుపుడక బహూకరణ



గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట శ్రీమానసాదేవి అమ్మవారికి శనివారం కరీంనగర్‌కు చెందిన జి. రమేశ్ బంగారు ముక్కుపుడక, ఖాసీంపేట గ్రామానికి చెందిన ఆడెపు మనోహర్ పావుతులం బంగారం అమ్మవారికి బహూకరించారు. ఈసందర్భంగా ఇరువురిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు చిన్న నర్సింహారెడ్డి, చైర్మన్ చంద్రారెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

హుజూరాబాద్: మండలంలోని మంతెనపల్లికి చెందిన పాడిరైతు మంతెన ఐలయ్య కుమార్తె వివాహానికి పట్టణానికి చెందిన నాగార్జున డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్‌రావు శనివారం హాజరయ్యారు. అనంతరం రూ.10,116 చెక్కు అందించారు. ప్రతీ పాడి రైతు కుటుంబంలోని కుమార్తె వివాహానికి పుస్తెమెట్టెలు అందిస్తున్నామని తెలిపారు.

అనారోగ్యంతో జీపీ కార్మికుడి మృతి

తిమ్మాపూర్: మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ బొర్ర శంకర్ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు రూ.15 వేలు అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వెంట బొర్ర రవి, మాతంగి అంజయ్య, వేల్పుల మల్లయ్య, గాజసాగర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

చొప్పదండి: మండలంలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్ క్రాస్ రోడ్డు వద్ద శనివారం బొలెరో వాహనం, బైక్ ఢీకొన్నాయి. ప్రమాదంలో గాయపడ్డ ఆర్నకొండకి చెందిన యువకుడు ఆవునూరి సంపత్‌ను ఎస్ఐ నరేశ్‌రెడ్డి పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

పిచ్చికుక్క దాడిలో..

శంకరపట్నం: మండలంలోని అంబేడ్కర్‌నగర్‌లో శనివారం పిచ్చికుక్క దాడిలో పులికోట శ్రీకాంత్(30)కు తీవ్రగాయాలయ్యాయి. రోడ్డు పక్కన ఫోన్ మాట్లాడుతుండగా కుక్క కరిచిందని, గాయపడిన శ్రీకాంత్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నాడని గ్రామస్తులు తెలిపారు.

ఇలాగైతే నీరు పారేదెలా..?

- డీబీఎం 11 ఉప కాలువలో పేరుకుపోయిన చెత్త
- మరమ్మతుకు నోచుకోని తూములు
- వానాకాలం సాగుపై రైతుల్లో అయోమయం



బేతిగల్ గ్రామానికి వచ్చే డీబీఎం 11ఉపకాలువ దుస్థితి

వీణవంక: వానాకాలం సాగు ప్రారంభమైంది. రైతులు నారుమడులు చదును చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. కొంతమంది రైతులు ఇప్పటికే ముందస్తు నారు పోశారు. వ్యవసాయ ఆధారిత మండలం కావడంతో ఈ ప్రాంత రైతులు ఎస్సారెస్పీ కాలువలపైనే ఆధారపడి సాగు చేస్తుంటారు. అయితే మండలంలోని పలు గ్రామాలకు వచ్చే ఉపకాల్వలు చెత్తా, పిచ్చిమొక్కలతో నిండుకున్నాయి. దీంతో వానాకాలం సాగుపై రైతుల్లో అయోమయం నెలకొంది. చివరి ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారనుందని రైతులు కలవరపడుతున్నారు. జూలై మొదటి వారం నుంచి నాటు ప్రారంభం కానుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఎల్ఎండీ నుంచి డీబీఎం 15 ప్రధాన కాల్వ ద్వారా హుజూరాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామం వద్ద డీబీఎం 11 ఉపకాల్వ ద్వారా పోతిరెడ్డిపేట, బేతిగల్ గ్రామాలకు నీరు అందుతుంది. దీని పరిధిలో 105 మంది రైతులకు చెందిన 220 ఎకరాల వ్యవసాయ భూములకు నీరు పారనుంది. అదేవిధంగా కాలువకు చెందిన ఆరు తూములు శిథిలావస్థలో ఉన్నాయి. కాలువలో మొక్కలు పెరిగి అడవిని తలపిస్తోంది. ఫలితంగా చివరి ఆయకట్టుకు నీరు అందని పరిస్థితి. గత యాసంగిలో చివరి ఆయకట్టుకు నీరు చేరలేదు. కాలువలో పిచ్చిమొక్కలు పేరుకుపోవడంతో మొదట ఉన్న రైతులకు నీరు చేరడంతో పొలాలు గండ్లు పడి రైతులు నష్టపోయారు. ఈ వానాకాలంలోనైనా నీటి తడులు అందుతాయని రైతులు ఆశిస్తుండగా పరిస్థితి కనిపించడంలేదు. ఎస్సారెస్పీ కాలువ మొదటనే చెత్తాచెదారంతో నిండిపోయింది. మూడేళ్ల క్రితం ఉపాధిహామీ పథకంలో పనులు చేపట్టినా పూర్తి స్థాయిలో పనులు చేయకపోవడంతో మొక్కలు ఏపుగా పెరిగాయి. రెండున్నర కిలోమీటర్ల దూరం ఉన్న కాల్వ అధ్వానంగా ఉందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటిని విడుదల చేసే లోపు మరమ్మతు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



హుజూరాబాద్ మండలంలోని జూపాక గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు మధ్య కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు కల్వర్టుపై నీరు నిలిచింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని ప్రయాణికులు, వాహనదారులు వాపోతున్నారు. వర్షాలకు కల్వర్టు పూర్తిగా ధ్వంసమవుతోందని, సంబంధిత అధికారులు నూతన కల్వర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇటీవల ఆర్అండ్‌బీ అధికారులకు సైతం వినతిపత్రం సమర్పించామని గ్రామస్తులు తెలిపారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రవీందర్, ఆర్అండ్‌బీ డీఈ, సెల్ నం : 94408 18419

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

'ఇందిరమ్మ' లబ్ధిదారులకు ఆర్థిక చేయూత

- మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష రుణ సౌకర్యం
- ప్రొసీడింగ్స్ పంపిణీలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



ప్రొసీడింగ్స్ అందిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్: మండలంలోని కొత్తపల్లిలో 416 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష రుణ సౌకర్యాన్ని కల్పించిందని ఎమ్మెల్యే తెలిపారు. తొలి విడతగా అందించే రుణాన్ని మహిళా సంఘాలకు తిరిగి చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే రూ.ఐదు లక్షలతో నిర్మాణ పనులను పూర్తి చేయవచ్చని, అదనపు ఖర్చుల గూర్చి లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. విడతల వారీగా జాప్యం లేకుండా చెల్లింపు జరుగుతుందని స్పష్టం చేశారు. నిర్మాణ వివరాలను ఫ్లెక్సీలో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. కొత్తపల్లి గ్రామానికి 32 ఇళ్లు మంజూరు కాగా కేవలం 14 మంది మాత్రమే నిర్మాణం ప్రారంభించారని అసంతృప్తి వ్యక్తం చేశారు.

పేదల సంక్షేమానికి కృషి

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేసిందని, గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు విద్య అందకపోవడంతో పలు ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోందని, మండలంలోని యాదవులపల్లిలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు.

భూ ఆక్రమణలపై కఠిన చర్యలు

కాంగ్రెస్ ప్రభుత్వం భూ ఆక్రమణలకు అడ్డుకట్ట వేసిందని, ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వానికి అన్నివర్గాలు సహకరించాలని కోరారు. ఎంపీడీవో విజయ్ కుమార్, తహసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి, గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాధర్, ఎంపీవో వి. సురేందర్, ఎస్ఐ శ్రీకాంత్, పార్టీ మండల అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, పార్టీ నాయకులు మామిడి అనిల్‌కుమార్, గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్‌రెడ్డి, ఎల్కపల్లి సంపత్, గంకిడి లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్‌రావు, పోలు రాము, రమేశ్, మాచర్ల అంజయ్య గౌడ్, బుడిగె కొండయ్య గౌడ్, చింతల లక్ష్మారెడ్డి, రెడ్డిగాని రాజు, కొత్త తిరుపతిరెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, రాములు యాదవ్, జ్యోతి, పద్మ, ఆశిక్‌పాషా పాల్గొన్నారు.

'జ్యోతిష్మతి' విద్యార్థులకు ఉద్యోగాలు

తిమ్మాపూర్: మండల పరిధిలోని జ్యోతిష్మతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో బీటెక్ నాల్గో సంవత్సరం చదువుతున్న సీఎస్ఈ, సీఎస్ఎం విభాగాలకు చెందిన 12 మంది విద్యార్థులు ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారు. వీరు మంచి రూ.3.6 నుంచి రూ.4 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగాలు పొందారని కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు తెలిపారు. ఎస్.శ్రీజ, వై.ప్రీతి, ఎస్.విశాఖ, బి.శివాని, పి.మనశ్విని, ఎం.శ్రీయ, జుఫీషియన్ కుర్షద్, డి.అశ్రిత మరో ఎనిమిది మంది విద్యార్థులు ఇన్ఫోసిస్ కంపెనీలో 3.6 లక్షల ప్యాకేజీతో సిస్టమ్ ఇంజినీర్‌గా ఎంపికయ్యారు. అలాగే, బి.వర్షిత, బి.హారిణి, ఎస్.అక్షిత్, ఎస్.త్రిష కాగ్నిజెంట్ కంపెనీలో రూ.4 లక్షల ప్యాకేజీతో ప్రోగ్రామర్ అనలిస్ట్ ట్రైనీగా ఎంపికయ్యారు. ఈసందర్భంగా చైర్మన్ విద్యార్థులను అభినందిస్తూ, కష్టపడి చదివితే ఎంతటి ఉద్యోగమైనా సాధించవచ్చని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలంటే కృషి చేసి మంచి ఉద్యోగాలు పొందాలని సూచించారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, తల్లిదండ్రులు, కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. సెక్రటరీ కరస్పాండెంట్ జువ్వాడి సుమిత్‌సాయి మాట్లాడుతూ, విద్యార్థులు మార్పులకు అనుగుణంగా అధ్యాపకులు నేర్పిన విద్యతో పాటు సొంత నైపుణ్యాలను కలుపుకొని మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ టి.అనిల్‌కుమార్, డీన్ అకడమిక్ డాక్టర్ పీకే వైశాలి తదితరులు అభినందించారు.



ఇల్లందకుంట: సిరిసేడులో బ్యానర్‌తో ప్రచారం



ఇల్లందకుంటలో కరపత్రాల పంపిణీ

వినూత్న రీతిలో బడిబాట

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలతో పాటు సిరిసేడు గ్రామంలో శనివారం ఉపాధ్యాయులు వినూత్నంగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. మార్పులతో కూడిన బ్యానర్‌తో ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్తూ, ప్రభుత్వ పాఠశాలలో చేరాలంటూ వసతుల గురించి వివరించారు. అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే మంచి విద్య బోధన, విశాలమైన మైదానం, ప్రైవేట్ వద్దు- ప్రభుత్వ బడి ముద్దు నినాదంతో ఐదేళ్లు నిండిన పిల్లల ఇంటి వద్దకు ప్రచారం చేశారు. ఎంఈవో రాములునాయక్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు జగదీశ్వర్, జయప్రకాశ్, ఎంపీపీఎస్ హెచ్ఎం.శ్రీనివాస్, అపర్ణ, ప్రభాకర్, చిటికెన వేణు, సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, రవి, కిషన్, సత్యనారాయణ, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



చిగురుమామిడి: బొమ్మనపల్లిలో బడిబాట

చిగురుమామిడి: ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలున్నాయని, ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫాం, నోట్‌బుక్స్, నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన, మంచి పౌష్టికాహారం అందుతుందని హెచ్ఎం లక్ష్మణ్‌రావు తెలిపారు. శనివారం మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో బడిబాటలో భాగంగా ఇంటింటా తిరిగారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపి అధిక ఫీజులతో నష్టపోవద్దన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కానుగంటి భూంరెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం విక్రమ్, ఉపాధ్యాయులు జోత్స్న ,శంకర్, రమాదేవి, షర్మిల, చంద్రశేఖర్, జ్యోతి, బాల్‌రెడ్డి, అరుణ పాల్గొన్నారు.

పంటలసాగుపై రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

గంగాధర: వ్యవసాయశాఖ అధికారులు, కేవీకే జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణలో భాగంగా మండలంలోని బూర్గుపల్లి, వెంకటాయిపల్లి గ్రామంలోని రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. సంపన్న రైతు దేశానికి గర్వకారణం అనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల సాగుకు, వ్యవసాయానికి అందిస్తున్న సౌకర్యాలు వివరించారు. పంటల సాగులో తెగుళ్ల నివారణకు, అధిక దిగుబడి సాధించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. రైతులు పంటల సాగులో వ్యవసాయశాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఎన్ వెంకటేశ్వర్‌రావు, రాజేంద్రప్రసాద్, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ప్రియదర్శిని, మండల ఏవో శ్రీనివాస్, ఏఈవోలు సౌమ్య, వంశీధర్ పాల్గొన్నారు.

రాజీతోనే సమస్యలు పరిష్కారం

జమ్మికుంట: చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని, రాజీ మార్గమే మేలలని జమ్మికుంట టౌన్ సీఐ ఎస్ రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలో మాట్లాడారు. 14న జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ఇరువర్గాలు రాజీమార్గంలో వివాదాలు పరిష్కారించుకోవాలని సూచించారు. గ్రామం, పట్టణంలో కలిసిమెలిసి ఉండాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన నాయకులు



ఇంటి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్ పర్సన్ స్వప్న, తదితరులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కేశవాపూర్ 15 వార్డు, మండలంలోని నగురం గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేశారు. అనంతరం ఇంటి నిర్మాణ పనులకు ముగ్గు పోశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల సొంతింటి కల నెరవేరిందని, అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేశ్, మార్కెట్ వైస్‌చైర్మన్ సతీశ్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సాయిని రవి, యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ కుమ్మరి శ్యామ్, పాతకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

✦ లఘుచిత్రం షూటింగ్ ప్రారంభం

కరీంనగర్‌కల్చరల్: స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇతివృత్తంగా రూపొందిస్తున్న 'కన్నీటి గాథ' సందేశాత్మక లఘు చిత్రం షూటింగ్‌ను శనివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. దర్శకుడు అనసూరి భూనాతచారి, నిర్మాత కట్ట సత్యనారాయణచారి, నటీనటులను అభినందించారు. కెమెరామెన్ ప్రవీణ్, చిత్రంలోని గడ్డె ఉదయ్‌కుమార్, రంగు భాస్కరచారి, సొల్లు అజయ్ పాల్గొన్నారు.

✦ మహాచండీ యాగంకు ఆహ్వానం

కరీంనగర్: ఎల్ఎండీలోని తాపాల నృసింహస్వామి ఆలయంలో ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించే మహాచండీ యాగానికి రావాలని కోరుతూ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను శనివారం తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా చైర్మన్ కుమారస్వామి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. సంఘం నాయకులు రవీందర్‌రెడ్డి, జవ్వాజి శంకర్, సంపత్, మల్లేశం, శంకర్, శ్రీధర్ పాల్గొన్నారు.



మానకొండూర్: పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



హుజూరాబాద్ పట్టణంలో బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు

ఘనంగా బక్రీద్

సాక్షినెట్‌వర్క్: హుజూరాబాద్, చొప్పదండి, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో శనివారం ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గా, దర్గాల వద్ద ప్రత్యేక నమాజ్ చేశారు. పండుగ ప్రాముఖ్యతను మతగురువులు వివరించారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. జమ్మికుంట మండలంలోని బిజిగిరిషరీఫ్ దర్గాలో సామూహిక ప్రార్థనలు చేశారు. మత గురువు ఖురాన్ సూక్తులను చదివి వినిపించారు. బక్రీద్ త్యాగానికి ప్రతీక అని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అలాయ్ బలాయ్ తీసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ సందేశం మహోన్నతమైందన్నారు. పండుగ సందర్భంగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



జమ్మికుంట: ఈద్గా వద్ద ప్రార్థనలు



శంకరపట్నం: మొలంగూర్‌లో





రామడుగులో ప్రార్థనలు, అనంతరం శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు



చిగురుమామిడి: ఇందుర్తిలో ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లింలు

పార్టీలకతీతంగా బీసీల ఉద్యమం



మాట్లాడుతున్న నర్సింగ్‌రావు, తదితరులు

కరీంనగర్: రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీల చైతన్యమే పరమావధిగా ఊరురా ఉద్యమం చేపడుతోందని మన ఆలోచన సాధన సమితి (ఎంఏఎస్ఎస్) వ్యవస్థాపకుడు కటకం నర్సింగ్‌రావు అన్నారు. శనివారం కరీంనగర్‌లోని పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ భవన్‌లో బీసీ సంఘాలతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మన కోసం, మన పిల్లల భవిష్యత్ కోసం, బీసీల చైతన్యం కోసం , బీసీ హక్కుల సాధన కోసం మన ఆలోచన సాధన సమితి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ ఉద్యమ కాలంలో నుంచి వెనుకబడిన కులాల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే అన్ని జిల్లాల్లో కమిటీలు ఏర్పాటు చేసి మండలాలు, గ్రామాల వారీగా ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల జిల్లా నాయకులు వాసాల రమేశ్, మెతుకు సత్యం, స్వర్గం మల్లేశం, జీఎస్ ఆనంద్, పొల్లాల కృష్ణహరి, పోలు సత్యనారాయణ, రుద్రరాజు, మంగలిపల్లి శంకర్, అలస భద్రయ్య, స్వర్గం నర్సయ్య, దొంత ఆనందం, చేరాల మల్లికార్జున్ దేవ్, వేముల చంద్రశేఖర్, రాచకొండ విశలేశ్వర్, మంచికట్ల కోటయ్య, ఎన్నం మునీందర్, కలర్ సత్తన్న, దూస కైలాసపతి, రాజశేఖర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.